The First Telugu Bi-weekly in Andhra Desa The only Telugu Newspaper
for H. E. H The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును.

హైదాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్ధ " " ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD, (Dn.) SATURDAY 8-7-33

ఒక వారము తరువాత ప్రాతపత్రిక కోరినవారికి వెలకు పరిమితి లేదు.

102684

సంపుటము ౭ } శా.శ.౧౮౫౫ శ్రీముఖనామసం॥ఆషాఢబ॥౧ శనివారము ౨-౧౦-౧౩౪౨ఫ॥ { సంచిక ౧౯

లండను కలకత్తా విమానటపా

—

లండనునుండి కలకత్తాకు వైమానికటపారవాణా జూలై ౧ తేదీనుండి ప్రారంభమయ్యెను గనుక మొట్టమొదటి విమానము లండనులో జూలై ౧ తేదీన బయలుదేరెను.

లండనునుండి కరాచీ వరకు సదరు విమానమును ఇంగ్లీషువారు ఎయిర్వేసువారు నడిపించెదరు. కరాచీనుండి కలకత్తావరకు ట్రాన్సుకాంటినెంటల్ ఎయిర్వేసు కంపెని వారు నడిపించెదరు. ట్రాన్సుకాంటినెంటల్ ఎయిర్వేసువారి తాలూకు మొదటి విమానము కలకత్తానుండి బయలుదేరి జూన్ ౩౦ తేదిని ౪-౧౫ గంటలకు కరాచీ చేరినది. జూలై ౭-వ తేదిని మొదటి వాణా కరాచీనుండి కలకత్తాకు జరుగును. సదరు విమానములను భారతీయులు నడిపించెదరనియు తెలియుచున్నది. సదరు విమానములు ఇండియాలో రిజిస్టరు చేయబడినవై యుండును. మొత్తము ౪ వేల మైళ్లు ఎగురును.

భారతీయులు విమానముల నడిపించుటకై భారతీయులను శిక్షితులను చేయుటకు సంకల్పించిరి. ప్రస్తుతము ముగ్గురు భారతీయులు ఇంపీరియలు ఎయిర్వేసువారివద్ద శిక్షితులై విమానము పంపబడుటకు త్వరలోనే పోవుచున్నారు. జోధపూరులో వైమానికాశ్రమము ఏర్పాటు చేయబడెను.

రాత్రివేళలందుగూడ విమానము లచట దిగుటకై దేశీయమానములైన జ్యోతిర్దీపములను అచట స్తంభములపై ఏర్పాటు చేయుచున్నారు.

—

సం॥ రా॥ శా॥ సభ

—

జూన్ ౩౦నాటి సంయుక్తరాష్ట్రశాసనసభావివిధన సమావేశములో న్యాయవిచారణ, ప్రభుత్వపరిపాలనాధికార నిర్వాహణము వెంటనే వేరుచేయవలసినదిగా అధికారులకు నివేదించు తీర్మానమును సభవారు ఆమోదించిరి. గ్రామములలోను, పట్టణములలోను వైద్యములకు ఉపయోగపడు మొక్కలను శాస్త్రరీత్యా పరిశోధించి వాటి ఉపయోగములను నిర్ధారణ చేయవలెనని కోరు వేరొక తీర్మానమును గూడ సభవారు ఆమోదించిరి.

—

భారత శాసనసభ

—

భారతశాసనసభ సమావేశము అగస్టు ౨౨ వ తేది మంగళవారము సిమ్లాలో ప్రారంభమగునని నిర్ధారణ చేసిరి. అనధికారచిత్తుచట్టములకొఱకు అగస్టు ౨౪ ౨౯ తేదులను సెప్టెంబరు ౫ తేదిని అనధికార తీర్మానములకుగాను అగస్టు ౩౧, సెప్టెంబరు ౭ తేదులను రాజప్రతినిధి ప్రత్యేకించెను.

అధికార కార్యక్రమ మింకను నిర్ధారణ కాలేదు. క్రిందటి చలికాలపు సమావేశమునందు దేవాలయ ప్రవేశ చిత్తుచట్టము పరిష్కారము కాలేదు, దీనిని ఈ సమావేశమునందు సమగ్రముగా చర్చించుట కవకాశమొసంగుటకే మూడు దినములు అనధికార చిత్తుచట్టములకొఱకు ప్రత్యేకించినట్లు తెలియుచున్నది.

—

బంగారు ఎగుమతి

—

జూలై ౧ తేదితో అంత్యమైన వారములో బొంబాయి రేవునుండి రు ౭౫,౫౯,౫౮౭ ల విలువగల బంగారు ఎగుమతి చేయబడెను.

బ్రిటనుదేశము సువర్ణప్రమాణమును విడనాడిన నాటినుండి నేటివరకును బొంబాయి రేవునుండి రు ౧౬౪, ౭౫, ౩౦ ౯౦౩ ల విలువగల ఎగుమతి చేయబడెను.

—

రైల్వేల ఆదాయము

—

౧౯౩౩ జూన్ ౧౭ వ తేదితో అంతమగువారములో ప్రభుత్వ యాజమాన్యమున నున్న రైళ్ల మొత్తము ఆదాయము ౧౬౨౫ లక్షలు. ఇదివరకటి వారముకన్న ౯ లక్షలు తక్కువ. పోయిన సంవత్సరం యిదేవారములో వచ్చినదానికన్న ౩ లక్షలెక్కువ. ౧౯౩౧-౩౨ లో యిదేవారంలో ఆదాయము కన్న ౨ లక్షలెక్కువ.

౧౯౩౩ ఏప్రిల్ ౧ వ తేదినుండి జూన్ ౭ వ తేదిలోపుగా రైల్వే మొత్తం ఆదాయము ౧౯౯౭ కోట్ల రూపాయలు. పోయిన సంవత్సరం ఇదేకాలములో ఆదాయముకన్న ౩౬ లక్షలెక్కువ.

౧౯౩౧—౩౨ లో ఆదాయముకన్న ౨౯ లక్షలు తక్కువ.

—

రష్యాలో బ్రిటిషు యింజనీర్ల విడుదల

—

రష్యాలో శిక్షింపబడిన బ్రిటిషు యింజనీర్లు జూలై ౧ వ తేది రాత్రి విడుదల చేయబడిరి. బ్రిటను దేశమునకు పోవు రష్యా సరకులపై విధింపబడు విపరీతపు సుంకములు రద్దుచేయబడినవి.

—

తిరుచునాపల్లి వ్యవసాయసంఘము

నిన్నను తిరుచనాపల్లి జిల్లా వ్యవసాయ సంఘసభయందు, భూమిశిస్తు నూటికి [illegible] చొప్పున తగ్గించుటకు ప్రభుత్వమువారిని కోరవలెననియు, ౫౦ వంతున తగ్గించవలెననియు, జిల్లాబోర్డువారు కూడ పన్నులుతగ్గించవలెననియు నీటిశిస్తుకూడ తగ్గించవలెననియు, కోరుచు తీర్మానించిరి. వ్యవసాయశాఖ డైరక్టరుగారు యీసంఘమునకు వాలీచ రూ ౧౦౦౦ ఓపంగవలెనని కోరిరి. జిల్లాలో పంచదార ఫ్యాక్టరీ స్థాపించుటకు నిశ్చయించిరి.

బర్మాలో మొదటిస్త్రీ ఎన్నిక

బర్మాలో తుంగియను గ్రామాధికారి ఉద్యోగమునకు [illegible] అను స్త్రీ [illegible] గ్రామమున ఎన్నుకొనబడెను. మువ్వురు ప్రత్యర్థులను ఓడించి యీమె యెన్నుకొనబడెను. ఇట్టి ఉద్యోగమునకు స్త్రీ ఎన్నుకొనబడుటను యిది యే ప్రథమము.

చెన్నపురిలో సముద్రపుకోత

మద్రాసులో కాశిమోడువద్దర సముద్రము భూమిలోనికి చొరబడుచున్నది. దీనిని ఆపుదల చేయు ఉపాయమాలోచించుటకును దానికి సంబంధించిన వివరము లన్నిటిని విచారించుటకును ప్రత్యేకసంఘ మేర్పాటు చేయవలెనని ప్రభుత్వము ఆలోచించుచున్నది. దీనికగు ఖర్చును ఎవరు భరించవలెనను సమస్యనుగూడ ఆకమిటీ పరిష్కారము చేయవలసి యుండును.

ఢిల్లీ రాష్ట్రములో భూమిశిస్తు మునహాయింపు

ఢిల్లీరాష్ట్రం రైతులకుఢిల్లీకమిషనరు ౧౯౩౦ రబ్బీకి మునహాయింపు ఇచ్చినారు. [illegible] శిస్తు [illegible] ల మీద నూటికి ౭౫ [illegible] 160 లక్షలు మునహా యిచ్చినారు, గ్రామశిస్తులు [illegible] కూడ మునహా యిచ్చినారు.

విజయనగరం మ్యునిసిపాలిటీయొక్క జలపాతవిద్యుచ్ఛక్తి ఏర్పాటులకై గవర్నమెంటువారు ఒకలక్షరూపాయిలను మంజూరుచేసిరి. వచ్చే [illegible] సెలలో ఏర్పాట్లు పూర్తియగును.

అస్సాం ముసల్మానుల కోరిక

అస్సాం ముసల్మాను సంఘము యొక్క అధ్యక్షుడు లండనులోనున్న ఆగాఖాను గారికి తమకు కొంతుకేజీలు సహాయ సభలలో తమ అభిప్రాయములు తెల్పుటకు తగినంత మంది ప్రతినిధులు అనుమతింప బడలేదనియు జాయింటు కమిటీలో ముసల్మానుపక్షమున ఒకరైనా తమ యభిప్రాయములను చెప్పుటకు నియమింపబడవలసినదని ప్రభుత్వమును నిర్బంధింపవలసినదనియు తంతినిచ్చిరి.

రాజకీయ నిర్బంధములు

పంజాబు హైకోర్టులో ... [illegible] ... అయినట్టి ... భార్గవ ... [illegible] ... గాని ఆతనిని జామీనుమీద వదలవలెనని ... [illegible] ... విచారణ చేయుచున్న కమీషనరులు అతనిని జామీనుమీద వదలుటకు ... [illegible] ... భార్గవ ... చేయబడిన ... జామీనుమీద వదలకూడదని దొరతనమువారు హైకోర్టులో ... [illegible] ... జస్టిస్ ... [illegible] ... దొరతనమువారి ఎటి షనును తిరస్కరించిరి.

సత్యాగ్రహోద్యమమును ఆరంభించే యుటకై ప్రశంసా పాత్రముగా పనిచేసిన పోలీసు అధికారులకు ఆగస్టు 8 వ తేదిని గవర్నరుగారు కింగ్సు పోలీసుమెడలు పతకములను ఒసంగెదరు.

మీరటు గాంధీఆశ్రమ నివాసియగు గిరిధర కృపాళిని గారు జూలై 3 రాత్రి అరెస్టుచేయబడిరి. ... గంటలలో ప్రావిన్షియల్ హైదరాబాదు (సింధు) పోవలెనని వీరికి ఉత్తరువొసంగియుండిరి. అది ఉల్లంఘించిరని యిప్పుడు అరెస్టుచేసిరి.

రాష్ట్రీయ హిందూమహాసభ సహాయకార్యదర్శి జాన్ ... [illegible] ... బెంగాలు క్రిమినలు లా సవరణ చట్టము ప్రకారము అరెస్టు చేయబడిరి.

విశ్వోదయా ప్రెస్సులో ... రాత్రి కరపత్రములు ముద్రించు చుండగ పోలీసువారు సోదాచేసి గ్రంథములు ప్లానులు అన్ని తీసుకొనిరి. ... అరెస్టు చేసిరి. ముద్రణాల యము సీలువేసి యుంచిరి.

... మంది రాజకీయ నిర్బంధితులను క్రిందటి సుక్రవారము ముధుర చెరసాలనుండి తిరుచునాపల్లి చెరసాలకు మార్చిరి.

బొంబాయిలో బాంబుకబ్బులు స్థాపించిరను నేరమునకై ? మందిపై పోలీసులు X కేసులుపెట్టిరి. మొదటికేసు జూలై ... వ తేదిని ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు యెదుట విచారణకు వచ్చెను. గత మార్చి ఏప్రిలు మాసములలో ఎంపైర్ సినిమాలో రెండుసార్లు బాంబులను వేసినందుకు ప్రధానముగా ఈకేసు పెట్టబడెను. ఈకేసులో నాయకుడుగా వర్ణింపబడిన బాపట్ గారును మరియిద్దరును విచారింప బడుచున్నారు. ప్రజలకు హానికలుగజేయు నుద్దేశ్యముతో ముద్దాయీలు బాంబులు వేసిరని చార్జిలో కలదు. భగత్‌సింగు సాంవత్సరికమున హిందూస్థాను సోషలిస్టు రిపబ్లికన్ సంఘమువంటి సంఘము నొకదానిని ముద్దాయీలు స్థాపించి కరపత్రముల ద్వారా ప్రచారము గావించిరని పబ్లిక్ ప్రాసిక్యూటరు చెప్పెను. గత మార్చి ..., ఏప్రిల్ 3 తారీఖులలో వీరు బాంబులుగూడ వేసిరని ఆయన చెప్పెను. కేసు జరుగుచున్నది.

సెలంపాయన, పోటూదారుగారలపై ప్రేలుడు వస్తువుల చట్టము ... (బి) సెక్షను క్రింద పెట్టిన కేసులో సెషన్సు జడ్జి వెంకటసుగారు నిందితులను నిర్దోషులని విడుదల చేయించిరి. కాని కోర్టుబెయిలుకు రాగానే వారిని పోలీసులు క్రిమినలు లా సవరణ చట్టము ... వ సెక్షను క్రింద అరెస్టుచేసిరి.

వీరిద్దరును పూర్వపు ఢిల్లీకుట్రకేసులోనివారు.

రాజకీయ ఖైదీల విడుదల

—

శ్రీయుత మరసపాక రంగయ్య నాయుడుగారు (కోనాడ) కనికారము పొయురత్రం కడలూరు జయిలునుండి విడుదలై ఆగివారము చెన్నపురికివచ్చి అక్కడి మెయిలులో కాకినాడకు వెళ్లిరి. రంగయ్యగారు ఆరోగ్యముగను ఉత్సాహముగను న్నారు. జయిలులో ఇప్పుడున్న సౌకర్యములకంటె మరికొంతము హెచ్చుచేసిన బాగుండునని సూచించిరి.

గుడివాడ వాస్తవ్యులగు వల్లభనేని రామబ్రహ్మంగారును, వెంట్రప్రగడ వాస్తవ్యులగు కొసరాజు శేషయ్యగారును తిరుచునాపల్లి జయిలునుండి విడుదలయై చెన్నపురికి వచ్చి జూలై 8 నాడు స్వగ్రామములకు వెడలుచున్నారు. ఉభయులును శిక్షాకాలము ముగియకముందే విడుదలబడిరి. వీరేపెల ... వ తేదిని విడుదలబడిరి. ... పౌనుల బరువు తగ్గిరి; శుష్కించియున్నారు. తిరుచునాపల్లి జయిలులో నింకను సుమారు ... మంది నిర్బంధితులు గలరనియు వీరిలో ... మంది ఆంధ్రులుందురనియు వీరు నుడివిరి.

అలహాబాదు చెరసాలనుండి శిక్ష పూర్తికాకుండనే రసుందిని విడుదలచేయుటకు ప్రభుత్వము ఉత్తరువు చేసినటుల తెలియుచున్నది. వీరిసంగతిని గత మూడుదినములలో విడుదలచేసిరి అలహాబాదుజిల్లా చెరసాలలో యింకను ... మంది రాజకీయ నిర్బంధితులున్నటుల విడుదలైనవారివలన తెలిసినది. వీరిలోగూడ చాలమందిని జూలై నెలాఖరులోగా విడుదలచేసెదరని తెలియుచున్నది. రాజకీయ నిర్బంధితుల నందరిని క్రమేణ విడుదల చేయవలెనని ప్రభుత్వము ఉద్దేశించినటుల తెలియుచున్నది. జిల్లా అధికారులకు గూడ వీరి విడుదల సందర్భమున ఎట్టి ఆక్షేపణ లేదు.

ఫతేఘర్ చెరసాలయందు ఏ-క్లాసులో శిక్ష ననుభవించుచున్న రాజకీయఖైదీ శ్రీ పండిత వేంకటేశ నారాయణ తివారి (ఇదివరకు వీరు సంయుక్త రాష్ట్రీయ శాసనసభ్యులుగానుండెను) గారు శిక్షాకాలము పూర్తికాకముందే విడుదల చేయబడిరి. సంయుక్త రాష్ట్రములలో శిక్షాకాలము పూర్తికాకముందే చాలమంది విడుదల చేయబడుచున్నట్లు అనేక ప్రదేశములనుండి తెలియుచున్నది.

కాంగ్రెసు స్త్రీవాలంటీరులైన శ్రీయుతులు గోష్టిపాటి వటుంబమ్మగారు, యాలక్ష్మి కాంతమ్మగారు, యూ సరస్వతమ్మగారు నూజివీడు సబుజెయిలునుండి విడుదల చేయబడిరి. వీరారోగ్యముగాను సంతోషముగాను న్నారు. వీరు ఘంటసాల పికెటింగు కేసులో మూడుమాసముల కఠినశిక్షనుపొంది శిక్షాకాలమును నూజివీడు సబుజెయిలులో పూర్తిగా ననుభవించిరి.

—

దోపిళ్లు

—

ఊటీబ్యాంకు దోపిడీకేసు జూలై ... నాడు సెషన్సు విచారణ జిల్లాజడ్జి గోవిందమీనను గారి యెదుట ప్రారంభమయ్యెను. మొదటి నల్గురు ముద్దాయిలు నిత్యానంద, కపిలరామ మోహన బంతరంగు బసుమంగాగార్లు, 395 (బందిపోటు) 397 (ఆయుధము) సెక్షనుల ప్రకారము నిందింపబడిరి. 5 వ ముద్దాయి శంభునాథుపై 109, 395 397 సెక్షనుల ప్రకారము నేర మారోపించబడెను. మొదటి నల్గురు ఏప్రిలు 26 వ తేదిన తిరువాంకూరు నేషనలుబ్యాంకు దోపిడీచేసిరి.

1 వ ముద్దాయి నేరమంగీకరించెను. తక్కినవారు రంగీకరింపలేదు.

ఐదుగురు జూరరులు నియమింపబడిన పిమ్మట పబ్లికు ప్రాసిక్యూటరు ప్రాసిక్యూషను వాదన ప్రారంభించెను. అప్రూవరు రత్నసభాపతియు బ్యాంకుఏజెంటును సాక్షులుగ విచారింపబడిరి. జూరీవారు నేరమును స్థిరపర్చిరి.

భాండారా జిల్లాలో దసుశారి గ్రామమున మర్యాద కుటుంబముచారిద్దరు ఆయుధపాణులైవచ్చి జూలై ... నాడు టపాసంచులను దొంగిలించిరి.

ఢక్కాలో బాబూ గిరీశచంద్రదాస్ గారు ప్లీడరు. ఢక్కా మ్యునిసిపాలిటీకి కమీషనరు. మధ్యాహ్నం 3 గంటలకు ఆయన యింటలేని సమయములో ఒక యువకుడు ఆయింట జొరబడెను. గిరీశబాబుగారి సోదరి యొకతె యింటనుండెను. గదిలోనికి పోవ్వుచుండగా ఆమె నలిదు చేయుటకిలాగెను. రివాల్వరును చూపి బెదరించెను. ఇనుపపెట్టెతాళపుచెవి లెక్కడ నున్నవో చెప్పుమని యడిగెను. ఆమె తాను అయింటికి క్రొత్తగా వచ్చితిననియు తనకు తెలియదనియు చెప్పెను. ఒంటిపైనున్న నగలను ఇచ్చివేయుమని బెదరించెను. ఆసమయములో మరొకయువకుడు మేడా బల్లవద్ద నిలువబడి యుండెను.

ఇద్దరు దొంగలును నగలను చేతబట్టుకొని పారిపోయిరి.

—

గోలకొండ పత్రిక

(శ్రీముఖనామ సం॥ ఆషాఢ బ॥ ౧

శనివారము

మన ఆర్కియాలజీ శాఖా నివేదికలు

వెనుక

మన ఆర్కియాలజీ శాఖవారు అనగా "ఆసారె ఖదీమా" వారు ౧౩౩౯, ౧౩౪౦ ఫసలీల నివేదిక లోకేతూరి బయట పడవేసినందులకు కృతజ్ఞతలు. కాని యీనివేదికలు వారు ప్రీతితో మాకు పంపినారని మేము వ్రాయజాలము. మాకు వారును ప్రభుత్వ శాఖవారును, చాలశాఖలవారు తమ నివేదికల పంపుటలేదు. ఈ పద్ధతి మన ప్రభుత్వమువారే "మాఖూల్" కానూనుబట్టి యవలంబించినారో చెప్పజాలము. "ఇంటికోడి నవ్వుగింజతో సమానము" అని ఉద్దేశమేమో. స్థానిక పత్రికలన గా లెక్కజమాలేనివనియో, లేక వానితో ప్రసంగించిన గౌరవలోపమనియో లేక స్థానికపత్రికలకు అభిప్రాయములిచ్చు శక్తికూడ కలదాయను నాశంకచేతనో లేక యే తెలుపరాని యితరకారణముచేతనో మన ప్రభుత్వమువారు మాకు నివేదికలంపరు. మేమును పత్రికాధిపతులము మేమును ఉన్నాము అని వారికి తెలుపుకొనినను వారి కనుగ్రహముకాదు. అది మా గ్రహచారము. మే మొక్కరిమే యీయవస్థలోనున్నామో లేక యితర పత్రికలుకూడ నీయవస్థలో నున్నవో మాకేమి తెలియును?

పాపమూ ప్రభుత్వ ప్రకటనశాఖవారప్పుడప్పుడు నివేదికల జాబితాను కిష్టపడి వ్రాసి మాకు పంపుచుందురు. వారి యనుగ్రహమునకు వారి ప్రీతికి వారు సర్వదా శాశ్వతముగా నిల్చియుండవలయునని చేమొత్తి మ్రొక్కవలసినదే!

ఇక ప్రస్తుతమునకు వత్తము. ఈ నివేదికలను మేమొక స్నేహితునివద్ద చూచితిమి. మాది యీనివేదికా విషయము జనులకు సంబంధించినవి కనుక వానిని గురించి వ్రాసిన బాగుండునని తలచితిమి. అందుచే నీచర్చ మొదలుపెట్టితిమి.

అదేమి చిత్రమో ౧౩౩౯ నివేదికా కాలములో మన నాజింసాహెబుగారును వారు మద్రాసులోను ఇ జిల్లాలలో సంచారము చేసినారు. శాసనములు మాత్రము రాయచూరు జిల్లాలో శోధించినారు. ౨౯ కనబడినవట. అందు ౨౩ను సల్తానుల సుల్తానులవి. తక్కిన ౬ యెవ్వరివో. "హిందూ శాసనములలో కాకతీయరాజులవి పట్టంచెరువు వద్ద దొరికినవి. అవి చిత్రకాలలో నంచబడినవి" అని వ్రాసినారు. ౧౩౪౦ లో నా జీం గారు మా జిల్లాకు తిరిగినారు. కొప్పలలోని ౨ అశోకశాసనము లచ్చువేసినారు. కొప్పలులోనే కన్నడ శాసనము లొకొన్ని కనబడినవి "కన్నడశాసనములను కృష్ణమాచార్యులు వ్రాసి యిత్తుమని వాగ్దత్తము చేసినారు"

ఇదే మనశాఖవారు శాసనవిషయములలో చేసిన కృషి. ఎచ్చటనో బ్రిటిషుహిందూస్థానములో నున్న కృష్ణమాచార్యులవారి వాగ్దత్తముతో నేమి యవసరముండెను? వారు రికామియైన వారా? బ్రిటిషు ఇండియా ప్రభుత్వము వారును తమశాఖవారితో పనిచేసికొనక జపాను వారితోనో ఆఫ్రికావారితోనో పనితీసికొందురా? మన రాష్ట్రములో నూర్లుకాదు వేలుకాదు పదివేల సంఖ్యలలో శాసనములు పడియున్నవి. మేమిదివరలో ప్రతిసంవత్సరమును నీశాసనములగురించి నెత్తిన నోరుబెట్టుకొని చెప్పుచునేయున్నాము. కాని నాజింగారి సిద్ధాంతమే మా యెడ ప్రయోగింపబడుచున్నది. "కుక్కలు మొరిగితే ముసుగని కారవాన్ (ఒంటెలబారు) పోవుచునే యుండును" అన్నారు నాజీంగారు. ఇన్ని వేలుఖర్చుపెట్టుచున్న ఆర్కియాలజీశాఖవారు సంవత్సరమునకు ౨౦౦౦ రూపాయిలు లక్ష్మణరాయ పరిశోధక మండలికి (అది హైదరాబాదులో నున్నది) ఇచ్చిన వారు ఏటేట రెండుమూడువందల శాసనముల గూర్చి ఎత్తి వ్రాసి అర్థమువ్రాసి చేతికిత్తురే! ఇంతకన్న అనుకూలము ఇంకొకటి కలదా? నాజింసాహెబుగారికీ సంపాదకీయము తప్పుగాచేసి యెవ్వరైన చూపించిన వారిని మేము కావలెనని విమర్శించినామని తలపక యున్నంతమట్టుకు సత్యమును నిరూపించినామని వారివ్యక్తిత్వముతో మాకేమియు జోక్యములేదనియు తెలుపుచున్నాము.

ఇంకొక మాట. తక్కిన స్థాపత్యాది విషయముల చర్చింతుముగాని యింకొక్క విషయము మాత్రము ప్రస్తుతము విమర్శింతుము. ౧౩౩౯ ఫ నివేదికలోని ౭ వ పటములో రథము నా ధరాపింపబడినవి అవి రాయచూరులోని కోటమీదిగోడలపై చిత్రము ఆరథములలో మొదటి పరిములో నొక స్త్రీ యున్నదనియు నామెయె రుద్రమమహారాణియై యుండవచ్చుననియు నివేదికలో తెలిపినారు. అది కాదని మా యభిప్రాయము. రుద్రమదేవి విగ్రహములబట్టి రథముల్తోలునా. అసంభవము. కాని నాల్గవరథములో నొక పురుషుడు రథము తోలినట్లును లోపలిభాగములో నొక స్త్రీ నిలిచినట్లును నిరూపింపబడినది. అన్నిరథముల జండాలున్నవి. కాని యీరథము జండాపై యేదో చిత్రింపబడిన ది. అది విశదముగా గనబడదు బహుశః ఈరథములోని స్త్రీయే రాణిగానుండును అయితే ఆమె రాయచూరున పాలించిన గోనవంశమువారి రాణియో లేక రుద్రమదేవియో చెప్పజాలము. స్థానికులేమిచెప్పినుందురో అచిత్రమే కాలముదో యవన్నియు తెలిపియుండిన యథార్థము బయటపడును. ఒకవేళ యది రుద్రమదేవి విగ్రహమే యనుకొనిన యీ ముక్కుమొగములేని విగ్రహము ను జూచి యాంధ్రులు సంతోషింపజాలరు. ఎట్లైన నేమి మనకు తుదకా రుద్రమదేవిని జూపించిన ఆర్కియాలజీ శాఖవారు సార్థకనాములు.

స్థానిక వార్తలు

గంధక ద్రావకము త్రాగుట

"ఖంకా హజ్రత్ షాకామూస్" లో మక్కామసీదు వెనుక నివసించు సయ్యద్ ముర్తుజా జూను ౨౩ వ తేదినాడు గంధకద్రావకము త్రాగినందువలన జబ్బుతో అస్పత్రికి కొని పోబడెను. ఇప్పుడు బాగున్నాడు.

తుపాకిమందుతో చేతివ్రేళ్లకు మోసము

విప్పుకొమారయ్య అనువాడు పీపాలోనున్న తుపాకిమందును పేలునట్లు కడిచే లో రెండు వ్రేళ్లు వప్పు తెక్కవన్ని యు కొట్టిపోయెను.

దివాన్ బహద్దర్ పద్మారావుగారి సత్కారము

జులై ౧వ తేది ఉదయము ౯½ గంటలకు కీస్ బాలికోన్నత పాఠశాలయొక్క అధికారవర్గమున్ను, విద్యార్థులున్ను ఈమధ్య జరిగిన హెచ్. యస్. యల్. సి. పరీక్షలలో కడతేరిన ప్రాతవిద్యార్థిని విద్యార్థులును దివానుబహద్దర్ సి. ము. పద్మారావుగారికి సత్కారము చేసిరి.

సర్ టెరెన్సుకీస్ దొరగారికి గౌరవము

జులై ౧వ తేది శనివారము సర్ టెరెన్సుకీస్ దొరగారు సికిందరాబాదు స్టేషను వదలునప్పుడు అనేకులు ప్రసిద్ధ పురుషులు వచ్చియుండిరి. అందులో క్రొత్త రెసిడెంటగు మాకెంజి దొరగారును, జి. డి. శాండెమన్ గారును, బ్రిగేడియర్ నవాబ్ ఉస్మాన్ యారుద్దౌలా గారున్ను, రాజాబహదర్ సర్ బన్సిలాల్ మోతిలాలుగారును, వార్క్మన్ వాకరు దొరగారును, దివాన్ బహదర్ పద్మారావుగారును కొందరు ముఖ్యులు. కీస్ దొరగారికి సర్ బన్సిలాలుగారు పూలమాలవేసిరి. కీస్ బాలికోన్నత పాఠశాలా విద్యార్థులను కొందరిని దొడ్డోని ప్రస్తుత ప్రధానోపాధ్యాయినియగు సెబాస్టియన్ సత్తిమాడ ప్లాట్ఫారమునకు వచ్చెను.

"రయ్యతు" పత్రికా చందాదారులకు విజ్ఞప్తి"

రయ్యతుపత్రికా సంపాదకులిట్లు ప్రకటించుచున్నారు:—

"రయ్యతు" పత్రిక చందాదారులకు స్థానికపత్రికా పరవడు వలన "రయ్యతు" పత్రిక త్వరలో వెలువడనున్నదను విషయము విదితమైయుండును. కావున అట్టివారిని కోరునదేమనగా రయ్యతుపత్రిక ప్రకటింపబడుచున్నప్పుడు చందాదారుల రిజిస్టరునందుగలవారి అడ్రసు మార్చుకొనినను, లేక అసలమునుండి వేరుస్థలమునకు వెళ్లి నివాస మేర్పరచుకొనినను, పత్రిక ప్రకటింపబడిన తోడనే పంపుటకుగాను, తమ ప్రస్తుతపు అడ్రెసు తెలిపిన కృతజ్ఞులము."

శ్రీ మహాగణాధిపతయేనమః

పండిత వి. ఆర్. జోషిగారు

సిరు ప్రసిద్ధపురుషులనుండి యోగ్యతాపత్రములను పందనాని పతకములను, పొందిన ఉత్తమ జ్యోతిష్యశాస్త్రజ్ఞులు. వీరు హిందూదేశమంతటను ప్రసిద్ధిగాంచి ప్రత్యక్షానుభవము చూపినవారును అనేక రాజసంస్థానములందును మైసూరు శ్రీమహారాజావారి సమక్షమున జాతకశాస్త్ర ప్రవీణతను చూపించి విశ్వకీర్తిశాలియని బిరుదుపొంది ఖిల్లతుపొందినవారు. జ్యోతిష జాతక సాముద్రిక ప్రశ్న చెప్పుటయందు ప్రసిద్ధిగాంచినవారు. వీరు చెప్పు విషయములు ప్రత్యక్షానుభవములు. వీరిని దర్శించి మీయొక్క శుభాశుభములు తెలుసుకొనుడు.

అడ్రెసు:—
మదరాసు హోటలు
నాంపల్లి స్టేషనుదగ్గర,
హైదరాబాదు (దక్కను)

ప్రకటన

ఇందు మూలముగా జనులకు తెలియపరచటమేమనగా, ఆయుధ నియమములకు మహాఘనత వహించిన నిజాం ప్రభువుగారు అనుజ్ఞనొసంగిరి. ఈనియమములు జరిదా అలామియా నెం॥ ౩౭ జిల్ద్ నెం ౬౪ తా॥ ౪ షహరేవర్ ౧౩౪౨ ఫస్లీలో ప్రకటించబడి, అదేతేదినుండి మహాఘనత వహించిన నిజాం ప్రభువుగారి రాజ్యములో అమలులో పెట్టబడును.

ఆయుధములు పొందియున్న (ఈ నియమముల ప్రకారము ఆయుధపు లైసెంసు పొందియుండవలసియున్న ఆయుధకారులు తప్ప) ప్రతి మనుష్యుడు తనయొద్దయున్న ఆయుధముల వివరము క్రింద వివరింపబడిన ప్రకారము జరిదా ప్రకటించబడిన మూడు రోజులలో తనసమీపమున చేరిన థానాలో తెలిపి రసీదు పొందవలయును.

దీని వ్యతిరేకమునకు ఈ నియమముయొక్క ౧౩ వ సెక్షను ప్రకారము శిక్షగును.

తెలుపవలసిన ఆయుధములు:—

౧. అన్నివిధములగు తోటాతుపాకులు, రివాల్వర్లు, పిస్తోళ్లు.

౨. అన్నివిధములగు చేతిదట్టపు రివాల్వర్లు, పిస్తోళ్లు.

దస్తఖత్తు॥ జల్దర్ జంగు.
మొతెమము సర్కారి కొత్వాలీ,
సేగ అదాలత్ వ కొత్వాలీ వ ఉమూరె అమ్మా.
హైదరాబాదు.
౪ షహరేవర్ ౧౩౪౨ ఫస్లి.

సికింద్రాబాదు బాలభట సేన

హంగరి దేశములో ఈసారి అంతర్జాతీయ బాలభట మహాసభజరుగును. దానికి సికింద్రాబాదు బాలభటులు ౧౦ మంది జిల్లా స్కౌటు మాస్టరు ఏ. యూలియస్ గారి నాయకత్వము వెడలిరి. వీరు ఈరోజు బొంబాయికిబుడి యొక్కడరు బొంబాయిలో రెండురోజులు కాన్ఫరెన్సు క్యాంపులోనుండి ౧౩ వ తేది హంగరికి యస్. యస్. కాస్టిలియా అను స్టీమరులో ప్రయాణమగుదురు.

క్రొత్త రెసిడెంటుగారికి స్వాగతము

జులై ౩ వ తేది సర్ టెరెన్సుకీస్ దొరగారి స్థానమున రెసిడెంటుగా నియమింపబడిన మాకెంజి దొరగారిని గౌరవించుటకై నవాబ్ మీర్ సులేమాన్ అలిఖాన్ గారు గజతురగ పదాతులతో ఊరేగుచు రెసిడెన్సీకిపోయిరి. రెసిడెంటుగారు వారికి అత్తరు తాంబూలములను యిచ్చి సత్కరించిరి. మరల సులేమాన్ గారు ఊరేగింపుతో బయలుదేరినట్టి కొకొకి తాలి వద్దకేపోయి ఊరేగింపున అంతమునకు వెచ్చిరి.

ఇదిజరిగిన రెండుగంటలకు చౌమహల్లాలో మ. ఘ. వ. నిజాముగారి కరేతా దర్బారు జరిగెను. దర్బారులో గొప్పగొప్ప అధికారులును గొప్పవంశములవారును కూడియుండిరి.

పోలీసుగేటుదగ్గర యున్నట్టి తురగపదాతులు కొందరు నిలిచియుండెను. నిజాం ప్రభువుగారు మాకెంజిగారిని ప్రశంసించిరి నవాబ్ సర్ అమీన్ జంగ్ బహదర్ గారు మాకెంజి గారిని రెసిడెంటుగా నియమించినట్లు హైకోర్టువారు యిచ్చినపత్రము చదివిరి.

ఉద్యోగ విషయములు

రాజకుమారులగు సాహెబ్జాదా నవాబ్ బసలత్ జా బహదర్, సాహెబ్జాదా నవాబు కరబత్ జా బహదర్ గార్లకు కంట్రోలర్లను వెండెకారు, హ్యాంగార్డు ఉద్యోగకాలములు మరి ఆరునెలలు హెచ్చింపబడినది.

వ్యవసాయ శాఖయొక్క డైరెక్టరుకు సహాయము చేయుటనిమిత్తము మీర్జా మొహియుద్దీన్ బేగ్. బి. ఏ. గారు నియమింపబడిరి.

పంచముఖి హనుమద్దేవాలయపు గోల

సికింద్రాబాదులో పైచెప్పబడిన దేవాలయపు మహంతు అగు బాల దేవదాసుగారిపైనను మరిముగ్గురు సహాయులపైనను బాజీ కృష్ణారావు బి. ఏ. బి. యల్ గారు మానన్నష్టపు దావా చేసినారు. రెండవ మేజిస్ట్రేటగు పి. జె. అండర్సను గారు జులై ౪ నాడు ఫిర్యాదియొక్క ప్రమాణపూర్వక వాఙ్మూలమును వ్రాసికొనిరి.

౧౯౩౩ మే ౩౦ నాడు పైజెప్పిన దేవళములో భజన జరిగెను. అప్పుడు భజనవినుటకు మహంతు హరిజనులను రానిచ్చినట్లు ఫిర్యాదికి తెలిసెను. హరిజనుల నాదేవాలయములోనికి రానిచ్చుటకు తనకేమి యభ్యంతరము లేదని మహంతు ౧౯౩౨ సెప్టెంబరులో చెప్పియుండినట్లు ఫిర్యాది వినెను. ఈ విషయమును వార్తాపత్రికలలో ప్రకటించుటకు ఫిర్యాది మహంతుగారి అనుమతిని జూను ౪ నాడు కోరిరి. మహంతుగారు అందుకు ఒప్పుకొనగా జూను ౫ నాటి బులెటిను లో అనుసన్న ప్రకారము ప్రకటింపబడెను. ఆనాటిసాయంకాలము ఆదరు దేవళములో మరల భజనకు హరిజనులు రానియబడిరి. ఈ విషయమును ఫిర్యాది ౬ వ తేది బులెటిను పత్రికలో ప్రచురింపజేసెను. అయితే జూను ౧౨ నాడు ప్రతివాదులు ౨, ౩, ౪ ఒక తెలుగు కరపత్రములో పరువుదీయుకొన్ని ప్రకటనలను చేసినారు. ౫, ౬, తేదీల బులెటిను పత్రికలలో ప్రకటింపబడిన విషయముల సత్యములనియు ౫ వ తేది బులెటినులో చేయబడిన ప్రకటనకు మహంతు అధికారమిచ్చియుండలేదనియు ఈవిధము అసత్యములను ప్రకటించి ఫిర్యాది మోసము చేసెననియు కరపత్రములలో తెలుపబడెను.

ఫిర్యాది ఎన్నిసారులు నోటీసులిచ్చినను నేరస్థులు క్షమాపణ కోరలేదు. కేసు జులై ౩౧ వ తేదికి వాయిదా వేయబడినది.

మహమ్మదీయమతప్రవక్త జన్మోత్సవము

గత బుధవారము నాడు మహమ్మదీయ ప్రవక్త జన్మోత్సవము హైదరాబాదు లో జరుపబడెను. మసీదులలో ప్రార్థనలు జరిగినవి. (ప్రార్థన జరిగిన పిమ్మట) బీదలకు మిఠాయి పంచబడెను. ౯ గంటలకు ఉత్సవము చేయబడెను. ఆ సమయమున మ. ఘ. వ. ప్రభువు గారును ఇతర ఉలేమాలును హాజరైయుండిరి. దినమంతయు అనేక ప్రార్థనలు జరుగుచుండెను. సాయంకాలము ౮ గంటలకు మ. ఘ. వ. ప్రభువు గారు వచ్చి ప్రార్థనలు చేసిన ౧౦॥ గంటలకు పోయిరి. సాయంకాలము జరిగిన ఉత్సవములో అధికారులును ఉలేమాలును పాల్గొనిరి. ముస్తఫా బాజారులో నవాబు సర్ అమీన్ జంగ్ బహదూర్ (అర్జికాఖా పేష్కారు) గారి అధ్యక్షత్వమున మహాసభ ౯ గంటలనుండి రాత్రి ౧౨ వరకు సభ జరిగెను. మ. ఘ. వ. ప్రభువు గారును హాజరైరి. పెక్కండ్రు ముసల్మానులు వచ్చియుండిరి. ౧౦॥ మంది ఉపన్యసించిరి. ఇస్లాంమత చరిత్రము అంతలి మాహాత్మ్యము లును ప్రవచింపబడెను.

స్త్రీ ముస్లిం పాఠశాలలో పాధ్యాయ సంఘము

సంఘము యొక్క సాంవత్సరిక కోత్సవము సికింద్రాబాదులో వై. యం. సి. ఏ. హాలులో జి. డి. సాండర్సన్ సి. ఐ. ఇ. గారి అధ్యక్షత్వమున జూలై ౫ వ తేది సాయంత్రము జరిగెను. అనేకులు దర్శించుటకు వచ్చిరి. సంఘాధ్యక్షులగు జి. యస్. క్రిష్ణయ్యగారు సభికుల కందరికిని అధ్యక్షునికిని స్వాగతమిచ్చి, మ. ఘ. వ. నిజాంసంస్థాన విద్యాశాఖలో డిప్యూటీ డైరెక్టరగు మహమ్మద్ హుసేన్ జా గారిని ఉపన్యసింపగోరిరి. సంఘముయొక్క గౌరవకార్యదర్శి సంఘము స్థాపించినది మొదలు జరిగిన అభివృద్ధిని సంతోషముగా తెలిపి ౧౯౩౨—౩౩ సంవత్సరపు విశేషములను వర్ణించు నివేదికను చదివిన పిమ్మట మహమ్మద్ హుసేన్ గారు ఉపన్యసించి, ముఖ్యముగ ట్రెయినింగు లేనివారగు ఉపాధ్యాయులకు తగరనియు, ట్రెయినింగు కలవారి భోధనవాక్పటుత్వము గూర్చిన గ్రంథములను పత్రికలను చదువుట ఉపాధ్యాయులు తమ కాలమును వృద్ధి జేసికొన కలసినదనియు ఉపాధ్యాయులకు సంఘము చాలాముఖ్యమైన దనియు, వారికి ఇంగ్లీషు ముఖ్యముగ అవసరమనియు, గనుక ప్రధానముగ వారు చిన్న బోధనలు కాదగు విషయములనియు ఉపన్యాసకులు మనోహరముగ వివరించిరి. చివరకు అధ్యక్షులు బాలురకు విద్యార్థులు అభివృద్ధియగునట్లు చేయుటకు ఉపాధ్యాయులు యత్నింప వలెననిరి. అందరికి వందనముతో సభ ముగిసెను.

ఉస్మానియా యూనివర్సిటీ కళాశాలలో ఈ సంవత్సరమునుండి వ్యాయామశాస్త్రము బోధించుట ఏర్పాటు చేయబడెను.

సికింద్రాబాదులో మృత్యుదేవత

ముసలమ్మవింతకథ

కొన్నిరోజులక్రిందట హుసేన్ సాగర్ చెరువుకట్టవద్ద పిల్లలుకొందరు బాలుడొకడు నిద్రింపగ ఒక ముసలమ్మ వచ్చి వట్టును, ఆముసలమ్మ ఏడుచు పిలువగా తాము పరుగెత్తి పోయిరట్లు, అంతట ఆమె చనిపు చాటింపుమని ఆబాలుని కోరెనట్లు, వాడుపడవలసినది తనకతి అసాధ్యమని చెప్పగా ఆముసలమ్మయే చెప్పు కిటకి చెందుమాయముగా కేసిరట్లు, ఆ తెఱ పెంటి బాలుడు నిదురలో సగము దూరము పోయినట్లు అక్కడ ఆమె బాలుని ఏమి, కావలెను (చావు) కావలెనా మిఠాయి (సుఖము) కావలెనా అని యడిగినట్లును, బాలుడేమో మిఠాయినే కోరెనట్లును, అమె బాలునికి రెండు వారముల ౯—౧౦ తేదీలలో వచ్చి తెలుగు సంవత్సరాది వచ్చినదని ఆజ్ఞయిచ్చి అంతర్ధానమైనట్లును ఒకకథ సికింద్రాబాదులో వ్యాపించి యున్నది. ఆముసలమ్మ మృత్యుదేవతయని భయపడుచు జనులుగత ౯ రోజులనుండి సంవత్సరాదిని జరుపుచున్నారు.

శాసనోల్లంఘనమునకు బదులు పరోక్షపద్ధతి

కాంగ్రెసు నాయకులసభ

జులై ౧౨ వ తేదినాడు జరుగనున్న కాంగ్రెసు నాయకుల సభకు ౨౦౦ మందికంటె పైగా కాంగ్రెసు సభ్యులు ఆహ్వానింపబడినట్లు రూఢిగా తెలిసినది. ఎక్కువమంది అభిప్రాయమును కనుగొనియే కాంగ్రెసు పద్ధతిని మార్పవలయునని నిశ్చయము చేయబడెను. పూనానగరమందు తిలక్ మెమోరియల్ హాలులో అనేకుల అధ్యక్షత్వమున సభ జరుగుననియు, అప్పుడు కొన్ని తీర్మానములు ప్రవేశపెట్టి వాటిపై సభ్యుల అభిప్రాయము గ్రహింపబడుననియు, శాసనోల్లంఘనమునకు బదులు అవలంబింపవలసిన పద్ధతిని మరియొకదానిని గాంధిమహాత్ముడు సభలో తెలుపగలడనియు తెలియుచున్నది. శాసనసభల ఎన్నికలలో పాల్గొను విషయము మొక్క చర్చ రాజ్యాంగపట్టము పూర్తిగా తయారగువరకు ఆపి పెట్టబడవచ్చును.

ఈ సందర్భములో ఒక విషయము గమనింపదగి యున్నది. అసమానాని శాసనోల్లంఘనమును మానవలసినదని మహాత్మునికి కోరుచు వ్రాసిరి. అందుకు జవాబులో "హింస నాజీవితములో నొక భాగము. సత్యాగ్రహముయొక్క స్వాతంత్ర్యము, సహాయ నిరాకరణము, శాసనోల్లంఘనము, యింకను అటువంటివి అహింసా మానవజీవిత ప్రధాన సూత్రముల సిద్ధాంతమునుండి పుట్టినవి. నాకది సాధ్యము సాధకముకూడాను. ఇప్పుడు ఇండియా పెట్టుకొన్న క్లిష్టపరిస్థితిలో స్వాతంత్ర్య సంపాదనకు దానికంటె వేరేమార్గములేదని నేను నమ్మ పత్రికలకు ఇప్పుడెక్కువగా నమ్ముచున్నాను." అని మహాత్ముడు తెలిపెను. అయినను, "ప్రస్తుత పరిస్థితులనుగూర్చి విచారించునప్పుడు అహింసను బట్టియే సర్వమును నేను పరిశీలింపవలసి యుండును." అని మహాత్ముడు వ్రాసియుండుటచే శాసనోల్లంఘనమువలనే అహింసా సిద్ధాంతముపై బాధకపడియుండు నట్టి వారు మాటిండవచ్చునని ఊహింపవచ్చును.

మత కలహములు

బెంగుళూరునకు దగ్గరనున్న బెల్గాంగలో హిందూమహమ్మదీయుల పరస్పర ద్వేషము యిప్పుడు తీవ్రముగా నున్నవి. కొన్ని రోజులనుండి దొమ్మిలు జరుగుచున్నవి. పోలీసు బందోబస్తు, దినముల ఏర్పాటున్న చేయబడినను మహమ్మదీయులు జులై ౫ వ తేది నెక్కుడయా గ్రామమందలి హిందువులపైబడి వారిండ్లను తగులబెట్టినట్లు తెలియవచ్చినది. హిందువులలో హిందువులయింట్లు విశేషముగా దోచుకొనబడినవి. నరచా బెల్గాంగలకు మధ్య సామానులకై బండ్లు యొక్కటి జులై ౫ వ తేదిరాత్రి నిలిపివేయబడి లూటీచేయబడెను. ఎంతమంది చచ్చినది గాయపడినది సరియైన లెక్కలు కనుగొన సాధ్యముకాలేదు. ౧౦ మంది మహమ్మదీయులు ఈ కలహా కంతయు నాయకులైనాడి భావముతో అరెస్టు చేయబడిరి.

చక్కెర, పరిశ్రమలసభ

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వవిజ్ఞాపిక

సికందరాబాదులో రాబోవువారములో జరుగనున్న చక్కెర, పరిశ్రమలసభకు మ. ఘ. వ. నిజాంప్రభుత్వము తరుపున వాణిజ్య పరిశ్రమల శాఖలో ప్రస్తుతము కార్యదర్శియగు నవాబ్ రాయిస్‌జంగ్ బహదర్ గారును, డైరెక్టరగు గులాంఅలీ మహమ్మద్ గారును, శాఖ నగరంగిని ఖాముద్దీన్ హైదరుగారును, ప్రతినిధులుగా బోవుదురు. అందులో నిజాముద్దీన్ హైదర్ గారు చక్కెరనుగూర్చి విచారించు సభకుమాత్రమే హాజరగుదురు.

పదరు సభలవారు విచారించు విషయములగూర్చి మ. ఘ. వ. నిజాం సంస్థానములో ఏమి చేయుచున్నదియు, యింకను ఏవిధముగ వృద్ధికి అవకాశముండునదియు ప్రభుత్వమువారు ఒక విజ్ఞాపికలో తెలుపుచున్నారు. పరిశ్రమలకు ప్రభుత్వసహాయము, చేతపనులవ్యాప్తి, తయారుచేసిన వస్తువుల అమ్మకము, ప్రదర్శనముల ప్రోత్సహించుట—యివన్నియు ముఖ్యమని ప్రభుత్వమువారు నమ్ముచున్నారు. ఈ సంస్థానములో పరిశ్రమలకు తోడ్పడుటకై ప్రభుత్వమువారు కోటిరూపాయలను ప్రత్యేకముగ అట్టిపెట్టియున్నారు. ఈ ధనమంతయు పెద్ద పెద్ద పరిశ్రమల స్థాపనకై వినియోగింపబడియున్నది. దానివలన లాభమంతయు చిన్న పరిశ్రమలయొక్కయు, పారిశ్రామిక సాంకేతిక విద్యలయొక్కయు అభివృద్ధికిని పరిశ్రమల పరిశీలనలకై సెర్చుచున్నది. చిన్న పరిశ్రమలకు నాటికి సంవత్సరమునకు ... లెక్కైన పద్ధతితో అప్పిచ్చుటకును ఏర్పాటుచున్నది. చేనేత మొదలగు చేతిపనుల వల్ల ఉత్పత్తి సరకులు అమ్ముడుపోవుటకు ఏర్పాట్లు ముఖ్యము. పరిశ్రమలకు సంబంధించిన లెక్కలను సరిగానుంచుట యు, ఏవి పరిశ్రమలున్నవో వాటినిగూర్చి తెలుపు గ్రంథము తయారు చేయుటయు కూడ అవసరము. విదేశ యంత్రాలయములలో ప్రత్యక్ష సాధనము సంపాదించుకొనుటకు ఆ విషయమున్న ప్రదర్శనసహాయము జేయుచున్నారు. శాస్త్ర పరిశోధన మందిరము ఏకాధికారమునకు లోబడియుండవలెను. ఇండియాలో అల్లికలను ప్రెస్సు యంత్రముల కుపయోగించు విధమును కనిపెట్టవలెను. ఈ సంస్థానములో విశ్వవిద్యాలయమువలన మధ్యతరగతి జనులలో నిరుద్యోగ మేర్పడినది. దీనికి సాంకేతిక పారిశ్రామిక విద్యయే మందు అని ప్రభుత్వమువారి అభిప్రాయము.

భక్త తుకారాం

(పైడిమర్రి సూర్యనారాయణ శాస్త్రి)

సుప్రసిద్ధ మరాఠీ భక్తాగ్రేసరుండును కవి పుంగవుడునగు శ్రీ తుకారాముని చరిత్ర ప్రతాపరెడ్డిగారిచే రచింపబడి యింకను ముద్రితముగాకయున్న హైదరాబాదీ నాటకరాజమును, రసికులయిన జగదీశ నాటకమండలి (శికింద్రాబాదు) వారు మొన్న ఆషాఢశుద్ధ ... నాడు వివేకవర్ధని నాటకశాలలో శ్రీ రాజా బహదరు వెంకట్రామారెడ్డి కొత్వాలు ఓ. బి. యి. గారి యధ్యక్షతక్రింద ప్రదర్శించిరి.

నాటక రచయితలు పాఠకలోకమునకు సుపరిచితులు. విద్యాప్రియులు, చరిత్ర పరిశోధకులు. సంఘసేవానిరతులు నయిన రసికులు. మన వాఙ్మయములో సాంఘిక నాటకములను, ఉన్నను ప్రపంచము వాందోళనపడుచున్న ప్రస్తుత కొన్ని సాంఘిక సమస్యలగూర్చి పరిష్కారము చేయుబడలేదు. ఇందు గ్రంథకర్తలు కడునిపుణతతో హాస్యరసము సందర్భానుసారముగ వేశ్యావృత్తి మరియు పేరిట జరుగు దురంతములు (మద్యపాన, మాంసాహారము) నప్పృశ్యతా ప్రయోగములను గూర్చియు గర్హించుటయు బోధనపరచిరి. పండిత పామర జనము గ్రహించుటకు వీలగునటుల నేటికాలపు కొరత పరంపర చేటమాటలలో తెలిపిరి.

పాత్ర పోషణమును, రసౌచిత్యమును పాత్రానుకూల మగు భాషోపయోగమును చే గాపాడిరి.

నాటక మండలివారు కడుశ్రద్ధతో, నవకాభ్యాసమతో నీ నాటకమును కగినయటుల ప్రదర్శనముగావించి ప్రజల కుతూహలమును నేత్రసమ్మర్దనమునకై వేగిరపాటును బెంపుచేసిరి. ఈ నాటకమండలికి ముఖ్యులయిన శ్రీయుత బుచ్చయ్యగారు ప్రధాన పాత్రధారులయి భక్త తన్మయత్వమును నిపుణతతో ప్రకటించిరి. రంగము వేషము మహారాష్ట్రీయత నుచితకీర్తి ప్రకటితములయ్యె. అంధ్రులయినవారికి యారికములు సాక్ష్యములగుట చాల ప్రశంసనీయము. కూర్చిదాసుమాత్రము కేవలమాంధ్రుడే. గ్రామమునసబు చాలను చితముగ ప్రకటించెను. జిజీ బాయియు సుందరియు జాలయభిరుచికి పాత్రతగలిగి యున్నారు. పూర్వసువాసినిపాత్ర చాలతగినవిధముగ నున్నది. మహాభాగవతు స్వరూపము ధరించి నటు నున్నది. ఓకోబా (మాలవాడు) వేషమున స్వాభావికముగ నున్నాడు కాని వ్యక్తీకరణ యతివృష్టి నాశింపకగియున్నది. శంభాజీ చాల హాస్యరస ప్రకటన నిపుణతతో జేసెను. ఇట్టి నాటకమును ప్రకటించిన జగదీశమండలి వారెంతయు ప్రజాదరణకు పాత్రులని ఆదరణతో వారు సాంఘిక సేవచేయ నెంతయు జాలియుండురనియు నాయాశయము.

గ్రామ సమాచారములు

తిప్పర్తివార్తలు

మ రా. రా. శ్రీ గోలకొండ పత్రికాధిపతిగారికి,

... కాలముక్రింద తిప్పర్తి వర్తకసంఘమును గూర్చి అసత్యవార్తలు నమపత్రికలో ప్రకటింపబడినవి. ఇప్పటికి వర్తకసంఘము ఎప్పటికిగానే పనిచేయుచున్నది. ఎవరో ... పగలు ఇట్టివార్త వర్తకసంఘమునకు నష్టము కలిగించుటకై వ్రాసిరి. కావున యిట్టివార్తలను గోలకొండ పత్రిక పాఠకులు విశ్వసించకూడదని మనవిచేయుచున్నాను:

విధేయుడు.

పబ్బోజు ...య్య,

వర్తక సంఘాధ్యక్షుడు

తిప్పర్తి

నల్లగొండ

(స్వకీయ విలేఖరి)

ఆంధ్రసరస్వతీ గ్రంథాలయపునరుద్ధారణ ప్రయత్నములు

స్థానిక న్యాయవాదులు అగు మ. రా. శ్రీ పులిజాల వెంకటరంగారావు గారు, గ్రంథాలయ కార్యదర్శులగు బి. వెంకటరాం నర్సింహారావు వకీలుగారును గ్రంథాలయ భవనమందరముల నుస్థితి తొలగించుటకు ప్రతివ్యక్తి సహాయము కోరుచున్నారు. గ్రంథాలయమున ఒకవ్యక్తిని నియమించియున్నారు. సాయంత్రము ౪ గంటలనుంచి ౭ గంటల వరకు తప్పక పుస్తకభాండాగారమును తెరచుచున్నారు. కొందరు దినపత్రికలను ఉచితముగా గ్రంథాలయమునకయిచ్చుచున్నారు. త్వరలో ఉన్నతస్థితికి వచ్చునని సూచనలు కానవచ్చుచున్నవి. కార్యనిర్వాహకులు తమపట్టుదల విడువక గ్రంథాలయము నభివృద్ధికి తేవలసియున్నది.

పాంచాలి పరాభవము హరికథా కాలక్షేపము

శ్రీ ఆంధ్రజాతీయ ధ్విజసమాజ మందిరమున ఆషాఢ శు ౧ బుధవారము రాత్రి ౯ గంటలకు నర్సింహాచార్యులు గారు ద్రౌపది మానసంరక్షణ కథారూపముగా పాంచాలి పరాభవ హరికథను ప్రస్తుత కాలానుగుణ్యముగా చక్కగా జరిపిరి. భారతదేశములోనున్న సత్యవాదులందరు ధర్మరాజులవంటివారలు భీమార్జునులు, నేటి న్యాయసభలందరు నకులసహదేవులు. భారత స్త్రీలను పరాభవము అనుభవించుచున్నా ద్రౌపదులు కౌరవులు విదేశీయులు. కృష్ణుడు కనకభక్తి ... కలిపించి మానమును కాపాడినటుల గాంధీమహాత్ముడు తన రాట్నచక్రమును గ్రంథమునందు నిలకొల్పి భారతస్త్రీల మానము కాపాడుచున్నాడు. ఇట్టి అనేకోపమానములతో చక్కగా నడిపిరి. తదనంతరము శ్రీ పులిజాల వెంకటరంగారావు పంతులుగారు తమ అమూల్య వ్యాఖ్యానమున చక్కగా ఉపన్యసించినారు. ప్రతినివారము ఇదే రీజ సమంచిరమున నర్సింహాచార్యులు గారు ఉచితముగా హరికథలు చెప్పగలందులకు వాగ్దానము చేసినారు. మరియు విద్యార్థులకు ఆచార్యులు హరికథనమును ప్రతి శనివారము చేయుదురనియు ... గోపయ్యగారు తమ పాయిన్సు మును ఉచితముగా వాయించెదననియు వాగ్దానము చేసినారు. ప్రతిఆంధ్రుడు తప్పక గ్రంథాలయ భవన సహాయమునకు తమ శక్తికొలదిని సహాయము చేయగలందులకు కోరిరి. సత్యనారాయణరావు గారు ద్రవ్యసహాయము యివ్వదలచి కూడ చేసిన విచ్చేసిన వారికి ప్రసాదము మందిరమునకు వచ్చిన సహాయము చేసినవారలకును ఫలహారానంతరము ౧౧ గంటలకు ముగిసెను. స్థానిక వైశ్యులు అందరు విచ్చేసియుండిరి.

కాలమానము

మృగశిరకార్తె మొదలు వర్షములు కురిసెను, ఆరుద్రము వరకు ... లేక యుండా కాలముగ యుండెను ... చున్నవి. మొలకలు యుండుచున్నవి. ధాన్యముల ధరలు యెక్కువున్నవి.

ది సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడు

మూలధనము	రూ ౩,౩౬,౦౦,౦౦౦
వసూలయిన	౧,౬౮,౦౦,౦౦౦
రిజర్వు,	౨౦,౦౦,౦౦౦

భీమా పద్ధతి

సెంట్రల్ బ్యాంకు సేవింగ్సు బ్యాంకులో డబ్బు దాచిపెట్టుకొనువారి ఉపయోగార్థమై మేము నెలకు రూ ౧-౦-౦ రూ ౨-౦-౦ అంతతగ్గు మొత్తపుప్రిమియములతో రూ ౫౦౦లు, రూ ౧౦౦౦లు విలువగల పాలసీలను క్రమముగా ఇవ్వగలము.

చెక్కులద్వారా సేవింగ్సు బ్యాంకులెక్కలనుండి తీసికొనబడుట

మా కస్టమర్లయొక్క అనుకూలమునకై క్రొత్త సేవింగ్సు బ్యాంకును ప్రవేశపెట్టినాము అందుం చి డబ్బును చెక్కులద్వారా తీసికొనవచ్చును.

వివరములకు **ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా** కు వ్రాయుడు.

రెసిడెన్సీరోడు, హైదరాబాదు (దక్కన్) జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు (దక్కన్)

ది

స్టార్ ఆఫ్ యిండియా

ఎ & జి. అస్యూరెన్సు కంపెని లిమిటెడ్ మదరాసు

హైదరాబాదు బ్రాంచి: హన్మకొండ దక్కను

స్టార్ పాలిసి లాభములు:

1. పాలసీలు వాలీనాకొనములో వివ్వబడును.
2. పాలసీలు [illegible]
3. శాశ్వత అశక్తత కొంచినచో భీమా మొత్తమును పొందుట.
4. ఆకస్మిక ప్రమాద మరణము వలన రెండింతల లాభము.
5. తక్కువ ప్రీమియములు.
6. ఆపాయకాల రక్షణ.

అక్కడ చేయను అను పద్ధతుల వివరములకు వ్రాయుడు.

ఏజంట్లు కావలెను.

వెలువడినది. వెలువడినది.

ఉచ్ఛల విషాద నాటకము

(గంధకి)

సురవరము ప్రతాపరెడ్డి. బి. ఏ. బి. ఎల్.

ఉత్తమ ఫెదర్ వైటు కాగితములు ౧౦౦ పుటలు.

ఇదికాశ్మీర దేశపు ౧౨ వ శతాబ్దముందలి చరిత్రకు సంబంధించిన నాటకము.

వెల ౧౨ అణాలు మాత్రమే

ప్రకాశకులు—గోలకొండ పత్రికాలయము

ఆతంక నిగ్రహ మాత్రలు

ఇప్పటి బలవర్ధకౌషధములలో కెల్ల శ్రేష్ఠము

ఈమాత్రలు

అజీర్ణరోగములను పోగొట్టును.
నరములకు శక్తి నిచ్చును.
జ్ఞాపకశక్తికి [illegible] నిచ్చును.
రక్తమును శుద్ధిచేసి వృద్ధిజేయును.
బలమును వృద్ధిజేయును.
ప్రాణమునకు నూతనోత్తేజము నిచ్చును.
ఇంకను అనేక లాభములు గలవి.

౩౨ మాత్రలుగల డబ్బా ౧కి వెల ౧-౦-౦

ఇతర వివరములకు మేము ఉచితముగా తపా [illegible] పంపగలచిన్న పుస్తకమును

కామశాస్త్రము

చదువుడు

ఆతంకనిగ్రహ ఫార్మసి,

26 బ్రాడ్వే మద్రాసు.

శ్రీకృష్ణా సోపు ఫ్యాక్టరి

నిజాం సబ్బు

హైదరాబాదు [illegible] ఫ్యాక్టరీలో స్వదేశీయులచే తయారగుచున్నది. ఈసబ్బు వస్త్రములు, పట్టు వస్త్రములు [illegible]

[illegible]

మేనేజింగ్, ఏజంట్ **సేక్ చాంద్**

(ప్రొప్రయిటర్స్.)

కాకేరు క్రిష్టయ్యా అండ్ బ్రదర్స్

[illegible], సికింద్రాబాదు దక్కన్

స్వదేశి స్టేషనరి కావలయునా?

[illegible]

[illegible] (మదరాసు [illegible] ఏజంట్లు [illegible], హైదరాబాదు)

శ్రీకృష్ణాభవను హొటలు

అబిడ్ బిల్డింగు హైదరాబాదు

ఇచ్చట మంచి భోజనము సకాలమునకు లభించును. [illegible]

కే. యస్. కృష్ణయ్యా ప్రొప్రయిటర్

Sree Krishna Bhavan Hotel

STAMP

Printed and published by G. Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad Editor K. Bala krishna Reddy